


EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
26-04-2025
పేజీలు: 02

## ఐపీఎల్‌లో నేడు



కోల్‌కత్తా VS పంజాబ్
కోల్‌కత్తా,
రాత్రి:7.30

స్టార్ స్పోర్ట్స్,
జియో హాట్
స్టార్‌లో..

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 |
| ఆర్సీబీ | 9 | 6 | 3 | 12 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 |
| లక్నో | 9 | 5 | 4 | 10 |
| ముంబై | 9 | 5 | 4 | 10 |
| కొల్‌కత్తా | 8 | 3 | 5 | 6 |
| సన్‌రైజర్స్ | 9 | 3 | 6 | 6 |
| రాజస్తాన్ | 9 | 2 | 7 | 4 |
| చెన్నై | 9 | 2 | 7 | 4 |



ఆరెంజ్ క్యాప్
417
ఐపీఎల్
అత్యధిక రన్స్

పర్పుల్ క్యాప్
16
ఐపీఎల్
అత్యధిక వికెట్స్

# ట్రంప్ వెనుకడుగు సూచనలు



తెలిసిందే. ఆ మాట ఇక్కడ మనం అనుకోవటం కాదు. ఆయన గత పర్యాయం (2017 20) అధ్యక్షునిగా ఉన్నకాలం నుండి అమెరికా, యూరప్‌లలో ఏర్పడిన ఈ అభిప్రాయం తక్కిన ప్రపంచానికి వ్యాపించింది. ఈసారి అధ్యక్షుడైన తర్వాత మరింత ప్రకోపించింది. ప్రస్తుతం ప్రపంచాన్నంతా కుదిపివేస్తున్న దిగుమతి సుంకాల హెచ్చింపు విషయాన్నే చూడండి. ఏప్రిల్ 2న ఈ ప్రకటన చేసిన ట్రంప్ 9వ తేదీన అమలుకు తెచ్చి, కొద్ది గంటలు గడిచే సరికి అకస్మాత్తుగా వాటి అమలును 90 రోజులు వాయిదా వేసారు. ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. తర్వాత రెండు వారాలు గడిచేసరికి ఇపుడు అంతే ఆశ్చర్యకరంగా మరొక పని చేయనున్న సూచనలు కనిపిస్తున్నాయి. సుంకాల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది చైనాతో కావటం తెలిసిందే. మూడు విడతలలో వాటి స్థాయి 245 శాతానికి చేరింది. అందుకు ప్రతిగా చైనా 125 శాతం వరకు పెంచి, ఈ లెక్కలకు ఇక అర్థం లేదని ఇదొక ప్రహసనంగా మారింది. గనుక ఇంతటితో ఆపి వేస్తున్నామని, అయితే చివరి వరకు పోరాడుతాము తప్ప లొంగే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. విశేషం ఏమంటే, తన సుంకాలను 245 శాతానికి పెంచటమే గాక, ఇతర దేశాలకు వలె 90 రోజుల పాటు చైనాపై మాత్రం వాయిదా వేయని ట్రంప్, ఆ స్థాయిలో సుంకాలు అవాస్తవికమని, ఆ మేరకు కొనసాగించటం సాధ్యం కాదని ఈ నెల 22న తనంతట తానుగా ప్రకటించారు. ఆ విధంగా ప్రపంచాన్ని మరొక మారు ఆశ్చర్యపరిచారు. ట్రంప్ వెనుకడుగు సూచన అనుకోవటం అందువల్లనే.

అయితే తన సూచన మేరకు ఆయన రాగల రోజులలో ఏమి చేయగలరన్నది చూడవలసిన విషయం. ఇంతకూ జరిగిందేమిటి? అమెరికా అధ్యక్షుడు 22న వైట్ హౌస్‌లో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో మాట్లాడుతూ, "చైనా సరకులపై సుంకాలు గణనీయంగా తగుతాయి. కాని సున్నా శాతానికి మాత్రం చేరవు" అన్నారు. "145 శాతం చాలా ఎక్కువ. ఆ స్థాయిలో ఉండవు" అని కూడా సూచించారు. ఇందులో గమనించదగ్గవి రెండున్నాయి. వాస్తవానికి ఆయన సుంకాలను చివరిగా 245 శాతానికి పెంచారు. ఇపుడు 245 శాతం ప్రసక్తి అసలు లేదు. 145 శాతం కూడా ఎక్కువంటున్నారు. అక్కడి నుంచి "గణనీయంగా" తగ్గుతాయంటున్నారు. సున్నా మాత్రం కావని చెప్తున్నారు. దీని నుంచి తోచేదేమిటి? 245 మరపున పడింది. 145 కన్నా గణనీయమైన తగ్గుదల ఉంటుంది. సున్నా అనే ప్రస్తావన రావడమంటే తగ్గుదల గణనీయత ఏ దిశలో ఉండగలదనే దానికి పరోక్ష సూచన అన్నమాట. మొత్తం మీద అదేదో జరిగినపుడు గాని మనకు తెలియదు. పోతే, అమెరికన్ మీడియా చెప్తున్నదాని ప్రకారం, ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ తమ అధ్యక్షుని కన్నా ముందు అదే రోజు ఉదయం అదే విధమైన సూచన చేసారు. అమెరికా చైనా వాణిజ్యం భారీ సుంకాల కారణంగా దాదాపు నిలిచిపోయిందన్నారాయన. ఆయన ఆ మాట అన్నది జెపి మోర్గాన్ ఛేజ్ ఆధ్వర్యాన జరిగిన ప్రైవేట్ పెట్టుబడి సంస్థల సమావేశంలో చైనాతో వాణిజ్య యుద్ధం కొనసాగించటం సాధ్యం కాదని, అది త్వరలోనే ముగిసిపోగలదని భావిస్తున్నానని అన్నారాయన. చైనాతో తెగతెంపులు కాకుండా ఒక సమతులనాన్ని సాధించటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఇందుకు చైనా అదే రోజున స్పందిస్తూ, బెదిరింపులు ఎంతమాత్రం పని చేయబోవని స్పష్టం చేసింది. విశేషం ఏమంటే, యుద్ధం ఇంకా పూర్తి స్థాయిలో మొదలుకాలేదు. ఇరువురూ యుద్ధ భేరీలు భీకరంగా మోగించి తొలి బాణాలు మాత్రం ప్రయోగించుకున్నారు. ఈ యుద్ధ ప్రకటన ప్రపంచ దేశాలన్నిటి పైన జరిగినప్పటికీ అసలు లక్షం చైనా అనేది అందరికీ అర్థమైంది. అందుకు ఒక కారణం ఆర్థిక స్పర్థ కాగా, రెండవది రాజకీయ ఆధిపత్యం. ఈ రెండూ అమెరికాకు పూర్తి కీలకమైనవి. అటువంటి స్థితి లో ట్రంప్ ఇంతలోనే రాజీ ధోరణి చూపటం విస్మయకరమైనదే. ఇరువురి యుద్ధం క్రమంగా తీవ్రరూపం తీసుకోగలదని, ఇరువురితో పాటు ప్రపంచానికంతా నష్టం కలిగించగలదని, చివరకు విజేతలంటూ ఎవరూ ఉండబోరని ఆర్థికవేత్తలు అంచనా వేస్తూవచ్చారు. నిజానికి వాణిజ్య యుద్ధాన్ని తట్టుకోగల శక్తి దీర్ఘకాలంలో అమెరికా కన్న చైనాకు ఎక్కువని భావిస్తున్న

## కన్సర్ట్‌ను క్యాన్సిల్ చేసిన శ్రేయాఘోషల్



జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 28 మరణించారు. ఇక ఉగ్రదాడి అనంతరం దేశంలో పరిస్థితులు ఉత్కంఠగా మారిన విషయం తెలిసిందే. పలు నగరాల్లో ఇప్పటికే భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే దేశవ్యాప్తంగా ప్రస్తుతం హై అలర్ట్ ఉండడంతో పలువురు సినీ ప్రముఖులు తమ షోలను క్యాన్సిల్ చేసుకుంటున్నారు. ఇప్పటికే సింగర్ అర్జిత్ సింగ్ ఏప్రిల్ 27న చెన్నైలో జరగాల్సిన తన షో రద్దు చేసుకోగా.. తాజాగా సింగర్ శ్రేయాఘోషల్ కూడా తన కన్సర్ట్‌ను రద్దుచేసుకుంది. నేడు గుజరాత్‌లోని సూరత్ వేదికగా శ్రేయాఘోషల్ మ్యూజిక్ కన్సర్ట్ ఉండగా.. తాజాగా ఈ క్యాన్సిల్ చేసుకున్నామని ప్రకటించింది శ్రేయా. ఇప్పటికే షో కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారికి డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని వెల్లడించారు.

## తిరుమలలో భక్తుల రద్దీ



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం వీకెండ్ కావడంతో తిరుమల వెంకన్న దర్శనకోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనం కోసం వైకుంఠ కాంప్లెక్స్ లోని 26 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఈ క్రమంలో స్వామివారి సర్వదర్శనం కోసం భక్తులకు 12 గంటల సమయం పడుతుంది. ఇక, శుక్రవారం తిరుమల వెంకన్నను 64,536 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరిలో 30,612 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. నిన్న హుండీ ఆదాయం రూ.3.37 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

## పాకిస్తాన్‌కు బిగ్ షాక్

పాకిస్తాన్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పలు ఆంక్షలు విధించింది. దీనికి తోడు భారత్ ఎప్పుడు ఎటు వైపు నుంచి దాడి చేస్తుందోననే భయం పాక్‌కు పట్టుకుంది. ఈ క్రమంలోనే ఒకవైపు.. గత కొంతకాలంగా బలూచిస్తాన్ ప్రత్యేక దేశం కోసం చేస్తున్న పోరాటం కాస్తా హింసాత్మకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పాక్ సైనికులే లక్ష్యంగా బలూచిస్తాన్‌లో జరిగిన బాంబు దాడి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇటు భారత్, అటు బలూచిస్తాన్ మధ్య పాక్ ఇరుక్కుపోయినట్లయింది.చేసిన తప్పులకు పాకిస్తాన్ అంతకంతకూ అనుభవిస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించి.. దాన్ని భారత్‌పైకి ఉసిగొల్పుతూ ఉన్న పాక్.. అదే ఉగ్రవాదుల కారణంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. పాక్ ఉగ్రవాద దాడులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత్.. పాక్‌కు గుక్కతిప్పుకోనివ్వకుండా చేస్తోంది. ఈ క్రమంలోనే పుల్వామా ఉగ్రదాడి తర్వాత.. పాక్‌తో సంబంధాలు తెగదెంపులు చేసుకోగా.. తాజాగా పహల్గామ్ బైసరన్ లోయలో చేసిన దాడి.. మరింత తీవ్ర ఉద్రిక్తతలకు కారణం అయింది. ఇప్పటికే దౌత్య పరంగా, ఆర్థిక పరంగా పాక్‌ను దెబ్బకొట్టిన భారత్.. ఏ క్షణమైనా పాక్‌పై దాడి చేసే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.

నిక్కీ తంబోలి తన అందమైన చిత్రాలను పంచుకుంది. ఆ చిత్రాలలో, నటి సిగ్గుపడుతూ, అందంగా కనిపిస్తుంది. నిక్కీ తంబోలి ఎప్పుడూ ముఖ్యాంశాలలో ఉంటుంది. ఈ రోజుల్లో, నటి సెలబ్రిటీ మాస్టర్ చెఫ్‌లో తన వంట ప్రతిభను ప్రదర్శిస్తూ కనిపిస్తుంది. వీటన్నిటి మధ్య, నిక్కీ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది మరియు తన ఫోటోలతో అభిమానులను పిచ్చిగా ఉంచుతుంది. ఈద్ సందర్భంగా కూడా, నిక్కీ తన అనేక చిత్రాలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈద్ ప్రత్యేక సందర్భంగా నిక్కి తంబోలి సాంప్రదాయ రూపంలో తన అనేక చిత్రాలను పంచుకుంది. ఈ చిత్రాలలో నిక్కీ చాలా అందంగా ఉంది. ఆమె తన శైలిని ప్రదర్శిస్తూ కూడా కనిపిస్తుంది.

## నిక్కీ తంబోలి లేటెస్ట్ స్టిల్స్



## సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట




సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు నిచ్చింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరు కావాలని నాంపల్లి ఎక్సైజ్ కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి అధికారిక కార్యక్రమాల వల్ల కోర్టుకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి కొంత ఊరట లభించినట్లయింది. అయితే, ఈ కేసులో న్యాయస్థానం తదుపరి విచారణను కొనసాగించనుంది. ఈ వివాదం 2024 మే 5న కొత్తగూడెంలో జరిగిన 'జన జాతర' సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా స్పందించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా నకిలీ వీడియోను సృష్టించి, దానిని సోషల్ మీడియాలో షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది.

## కశ్మీర్ లోయలో ఐదుగురు ఉగ్రవాదుల ఇళ్లను పేల్చేసిన భద్రతా దళాలు



పెహల్‌గామ్ దాడి నేపథ్యంలో జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులపై భారత ఆర్మీ ఉక్కుపాదం మోపుతోంది. కశ్మీర్ లోయలో విస్తృతంగా తనిఖీలు చేస్తోంది. లష్కరే తోయిబా ఉగ్ర ముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు, అనుమానితుల కోసం తీవ్రంగా గాలిస్తోంది. ఈ క్రమంలో ఉగ్రవాదుల ఇళ్లను భద్రతా బలగాలు ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా జమ్ము కశ్మీర్‌లోని పలు జిల్లాల్లో శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను భద్రతా దళాలు పేల్చేశాయి. షోపియాలోని చోటిపోరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేశాయి. అదేవిధంగా కుల్గాంలోని మతాలం ప్రాంతంలో టెర్రరిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసంతోపాటు ఇదే జిల్లాలో లష్కరే ముఠాకు చెందిన మరో ఉగ్రవాది అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశాయి. కుల్గాంలోని ముర్రా ప్రాంతంలో ఉగ్రవాది అహ్సన్ ఉల్ హక్ ఇల్లు, పుల్వామాలోని కాచిపొరా ప్రాంతంలో ముష్కరుడు హారీస్ అహ్మద్ ఇంటిని బాంబులతో పేల్చేశాయి. అయితే, భద్రతా బలగాలకు టెర్రరిస్టుల ట్రాప్ చేసిన విషయం తెలిసిందే. ఈ ట్రాప్ నుంచి భద్రతా దళాలు త్రుటిలో తప్పించుకోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. శుక్రవారం ఉదయం పహల్గాం దాడిలో ఒక నిందితుడైన ఆసిఫ్ ఫౌజీ.. దక్షిణ కశ్మీర్‌లోని త్రాల్‌లో ఉన్న తన ఇంటిని వెతుక్కుంటూ భద్రతా దళాలు వస్తాయని ఊహించి వారు రాగానే యాక్టివేట్ అయ్యేలా ఐఈడీలు ఉంచాడు. అతను ఊహించినట్టే ఇంటిని తనిఖీ చేయడానికి జమ్ముకశ్మీర్ పోలీసులు వెళ్లారు. వారు ఇంట్లోకి రాగానే పేలుడు పదార్థాలు యాక్టివ్ అయ్యాయి. ఇది గుర్తించిన పోలీసులు వెంటనే బయటకు వచ్చిన కాసేపటికే భారీగా పేలుళ్లు సంభవించాయి. మరో ఉగ్రవాది ఆదిల్ థోకర్ ఇంట్లో కూడా ఇలాగే బాంబు ద్వారా ట్రాప్ పెట్టినా పోలీసుల అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. ఈ పేలుళ్లతో ఇద్దరు ఉగ్రవాదుల ఇళ్లు ధ్వంసమయ్యాయి.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## అందంగా అనన్య పాండే

ఈ ఫోటోలో అనన్య పాండే స్టైల్ మరియు యాటిట్యూడ్ రెండూ అద్భుతంగా ఉన్నాయి. ఈ చిత్రాలలో, అనన్య పాండే చీరలో అందంగా కనిపిస్తోంది మరియు ఆమె కెమెరా ముందు అనేక భంగిమల్లో కనిపిస్తుంది.బి-టౌన్ నటి అనన్య పాండే తన అద్భుతమైన శైలికి ప్రసిద్ధి చెందింది. ఈ తాజా చిత్రాలను చూసి అనన్య పాండే అందాన్ని మీరు ఊహించవచ్చు.ప్రముఖ బాలీవుడ్ నటి అనన్య పాండే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. అనన్య పాండే తన తాజా చిత్రాలను సోషల్ మీడియాలో షేర్ చేసింది, అందులో అనన్య అందంగా ఉంది.అనన్య పాండే తాజా చిత్రాలను నటి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో షేర్ చేసింది.అనన్య పాండే యొక్క ఈ చిత్రాలలో, ఆమె సాంప్రదాయ రూపంలో చాలా అందంగా మరియు ఆకర్షణీయంగా కనిపిస్తున్నట్లు మీరు చూడవచ్చు.అనన్య పాండే యొక్క ఈ అద్భుతమైన చిత్రాలు ఆమె తాజా ఫోటోషూట్ సందర్భంగా తీయబడ్డాయి, ఇందులో అనన్య బహుళ భంగిమల్లో కనిపిస్తుంది.

## సికింద్రాబాద్ లోని ఓ పాత గోదాంలో భారీగా నగదు గుర్తింపు

సికింద్రాబాద్ ప్రాంతంలో ఓ పాత గోదాములో భారీగా నగదు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు జరిపిన తనిఖీల్లో సుమారు రూ. 8 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నగరంలో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన సికింద్రాబాద్ నడిబొడ్డున ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరకడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసు వర్గాల కథనం ప్రకారం, సికింద్రాబాద్‌లోని ఒక పాత గోదాములో పెద్ద మొత్తంలో డబ్బు నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఆ గోదాంపై దాడి చేసి తనిఖీలు చేపట్టారు. అక్కడ గుట్టలుగా పడి ఉన్న నోట్ల కట్టలను చూసి వారు ఆశ్చర్యపోయారు. తక్షణమే ఆ నగదును భద్రపరిచి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు.స్వాధీనం చేసుకున్న నగదుపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఈ డబ్బంతా నగరంలోని ఏటీఎంలలో నగదు నింపే ఒక ప్రైవేట్ ఏజెన్సీకి చెందినదని పోలీసులు నిర్ధారించారు. ఆ ఏజెన్సీ తమ సిబ్బందికి గత కొంతకాలంగా జీతాలు సక్రమంగా చెల్లించడం లేదని, దీంతో ఆగ్రహించిన సిబ్బంది సుమారు వారం రోజులుగా విధులను బహిష్కరించారని తెలిసింది.సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంతో, ఏటీఎంలలో జమ చేయాల్సిన నగదు భారీగా ఏజెన్సీ వద్ద పేరుకుపోయిందని పోలీసులు గుర్తించారు. ఆ మొత్తాన్ని భద్రపరిచే సరైన ఏర్పాట్లు లేకపోవడం, ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఏజెన్సీ నిర్వాహకులు ఆ డబ్బును ఈ పాత గోదాములో దాచిపెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు వివరించారు.



## అల్లు అర్జున్ కు విజయ్ సర్ ప్రైజ్ గిఫ్ట్..

ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ కు రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ సర్ ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చాడు. ఇటీవల విజయ్ హైదరాబాద్ లో రౌడీ బ్రాండ్ స్టోర్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎప్పటిలాగే బన్నీకి తన బ్రాండ్ డ్రెస్సులను విజయ్ పంపించాడు. అలాగే.. బన్నీ పిల్లలకు బర్గ్ లు కూడా పంపాడు. దీంతో ఇన్ స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తూ.. 'మై స్వీట్ బ్రదర్.. నువ్వు ఎప్పుడూ ఏదో ఒకటి సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని స్టోరీలో పోస్ట్ పెట్టాడు. కాగా, అల్లుఅర్జున్ కు గతంలోనూ రౌడీ బ్రాండ్ డ్రెస్సులను విజయ్ గిఫ్ట్ గా పంపిన సంగతి తెలిసిందే. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో కింగ్ డమ్ మూవీ చేస్తున్నాడు. ఇక, అల్లుఅర్జున్ పుష్ప2 సినిమా తర్వాత తమిళ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో హాలీవుడ్ స్థాయిలో ఓ భారీ బడ్జెట్ మూవీలో నటించబోతున్నారు.


## మే 19 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

రాష్ట్రంలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతో పాటు ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మే 19 నుంచి 24 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసింది. మే 26 నుంచి 30 వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనుంది. www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా సప్లిమెంటరీ పరీక్ష ఫీజులను చెల్లించవచ్చు.

## 16 నెలల పాలనలోనే వ్యతిరేకత

తెలంగాణ బిడ్డల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పోరాట పటిమ మరువరానిదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కాగా, గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టినా. 16 నెలల పాలనలోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.



## తిరుమలలో మళ్లీ చిరుత సంచారం

తిరుమలలో మళ్లీ చిరుత సంచారం కలవరపెడుతున్నది. జూ పార్క్ రోడ్డు నుంచి తిరుమల టోల్ గేటు మీదుగా చిరుత అటవీ ప్రాంతంలోకి వెళ్తూ కనిపించింది. చిరుత సంచారం గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. ఇటీవల తిరుమలలో చిరుత సంచారం ఎక్కువైంది. రెండు వారాల కిందట కూడా చిరుత సంచరిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. దీంతో అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శ్రీవారి భక్తులు భయబ్రాంతులకు గురయ్యారు. ఈ క్రమంలో భక్తుల రక్షణ కోసం టీటీడీ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. అలాగే చిరుతను పట్టుకునేందుకు తిరుపతి వేదిక్ యూనివర్సిటీ దగ్గర ఓ బోన్ ఏర్పాటు చేశారు. అక్కడ వారికి చిరుత దొరికింది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అయితే తాజాగా మరోసారి చిరుత కనిపించడంతో భయాందోళన చెందుతున్నారు. కాగా, చిరుతల పర్యవేక్షణకు ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడానికి ఏపీ అటవీ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు.



## జింఖానా రివ్యూ

ఈ వారం థియేటర్స్ లోకి రిలీజ్ కి వచ్చిన చిత్రాల్లో మళయాళ హిట్ చిత్రం 'జింఖానా' కూడా ఒకటి. ప్రేమలు హీరో నెస్లన్ నటించిన ఈ బాక్సింగ్ డ్రామా తెలుగు ఆడియెన్స్ ని ఏ మేరకు ఆకట్టుకుందో సమీక్షలో చూద్దాం రండి. కేరళ, అలప్పుజా ప్రాంతంకి చెందిన జోజో జాన్సన్ (నెస్లన్) మరియు తన స్నేహితులు ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాక కేజ్రీగా అండ్ డిఫరెంట్ గా ఏదన్నా చెయ్యాలని డిసైడ్ అవుతారు. ఇలా బాక్సింగ్ ని ఎంచుకున్న వారు లోకల్ జింఖానాలో జాయిన్ అయ్యి ఒక మిస్టరీ గతం ఉన్న ట్రైనర్ జాషువా (లక్మన్ ఆవరన్) దగ్గర చేరుతారు. ఇక ఇక్కడ నుంచి వీరి ప్రయాణం ఎలా సాగింది? ఆకతాయితనంగా బాక్సింగ్ లోకి దిగిన వీరు ఏం చేశారు? జాషువా గతం ఏంటి? అసలు వీళ్ళు బాక్సింగ్ లో ఏం చేశారు అనేది తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాలి. ప్రేమలు సినిమాతో తెలుగు ఆడియెన్స్ కి బాగా దగ్గరైన యంగ్ నటుడు నెస్లన్ మరోసారి షైన్ అయ్యాడని చెప్పాలి. ఆ సినిమాకి ఈ సినిమాకి కంప్లీట్ కొత్త నెస్లన్ ని మనం సి చూడొచ్చు. తన కామిక్ టైమింగ్, కొన్ని సీన్స్ లో తన ఎక్స్ ప్రెషన్స్ మంచి ఫన్ గా అనిపిస్తాయి. అలాగే మన తెలుగు ఆడియెన్స్ కి కావాల్సిన రీతిలో సాలిడ్ డబ్బింగ్ వర్క్స్ కనిపిస్తాయని చెప్పాలి. ట్రెండీ డైలాగ్స్ లో మంచి ఫన్ ని జెనరేట్ చేసేలా సినిమాలో కథనం కొన్ని కొన్ని చోట్ల హిలేరియస్ గా సాగుతుంది. ఫ్రాంకో ఫ్రాన్సిస్ అలాగే షాన్ జాయ్ ఇంకా గణపతిలు మంచి నటన కనబరిచారు. ఒకొక్కరు కూడా తమకంటూ సెపరేట్ లీగ్ లో కనిపిస్తూ ఇంప్రెస్ చేసారని చెప్పాలి. అలాగే మెయిన్ గా సెకండాఫ్ లో మూమెంట్స్ బెటర్ గా ఉన్నాయని చెప్పొచ్చు. లీడ్ నటులు పెర్ఫార్మెన్స్ లు సహా మంచి ఎంగేజింగ్ సీన్స్ తో జింఖానా సాగుతుంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ లో సన్నివేశాలు ఉండడంతో ఇందులో కూడా కొంచెం డిఫరెంట్ గా దర్శకుడు చేసిన యత్నం కనిపిస్తుంది. అన్ని రకాల బాక్సింగ్ డ్రామాలలా కాకుండా ఈ చిత్రం కొంచెం డిఫరెంట్ గా అనిపిస్తుంది. ఈ సినిమాలో అక్కడక్కడా మంచి ఫన్ మూమెంట్స్ ఉన్నప్పటికీ ఫస్టాఫ్ కథనం మాత్రం ఒకింత స్లోగా సాగుతుంది అని చెప్పాలి. ఇక్కడ నుంచి సినిమా పికప్ అయ్యేందుకు సమయం తీసుకోవడం స్లోగా అనిపిస్తుంది. అలాగే కథనంలో వచ్చే లవ్ ట్రాక్ కూడా అంత ఇంట్రెస్టింగ్ గా ఏమి అనిపించదు. దీనిని బెటర్ గా ఏమన్నా షేప్ అవుట్ చేయాల్సింది. అలాగే ట్రైలర్, టీజర్స్ చూసి మంచి సీరియస్ స్పోర్ట్స్ డ్రామా లాంటి దాన్ని ఆశిస్తే వారికి ఈ సినిమా డిజప్పాయింట్ చేయొచ్చు. కొంచెం డిఫరెంట్ గానే అనిపించొచ్చు కానీ ఈ స్పోర్ట్స్ డ్రామా ఒకింత సిల్లీగా కూడా అనిపించక మానదు. అలాగే సాలిడ్ ఎమోషన్స్, మంచి హై మూమెంట్స్ లాంటివి కోరుకునేవారికి కూడా ఈ చిత్రం అంత రుచించదు. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు బాగున్నాయి. సంగీతం, సినిమాటోగ్రఫీ బాగున్నాయి. ఎడిటింగ్ ఇంకొంచెం బెటర్ గా చేయాల్సింది. తెలుగు డబ్బింగ్ బాగుంది. మంచి డైలాగ్స్ లో తెలుగు డబ్బింగ్ టీం సాలిడ్ వర్క్ అందించారు. ఇక దర్శకుడు ఖలీద్ రెహమాన్ ఒక డిఫరెంట్ లైన్ ని తీసుకొని తెరకెక్కించే ప్రయత్నం చేశారు కానీ ఇది అందరికీ సమానంగా కనెక్ట్ కాకపోవచ్చు. ఒక స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఫన్ తో కూడిన సినిమాని తాను ఆవిష్కరించారు. సో సీరియస్ స్పోర్ట్స్ చిత్రాలని మెయిన్ గా బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ లో చూడాలి అనుకునేవారిని మాత్రం ఖలీద్ డిజప్పాయింట్ చేస్తారని చెప్పక తప్పదు. కానీ కేవలం ఎంటర్టైన్మెంట్ వరకు చూస్తే మాత్రం వారిని తన వర్క్ మెప్పిస్తుంది. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ 'జింఖానా' బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ లో ఒక డీసెంట్ కామెడీ ఎంటర్టైనర్ అని చెప్పొచుయ్. లీడ్ నటులు మంచి నటన, తమ కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంటారు.

అలాగే దర్శకుడు ఐడియా కూడా డిఫరెంట్ గా ఉంది కానీ సీరియస్ నెస్ లేకపోవడంతో అందరికీ కనెక్ట్ కాకపోవచ్చు. కాన్సెప్ట్ ఎలా ఉన్నా కూడా డీసెంట్ ఎంటర్టైన్మెంట్ కోసం చూసేవారికి తక్కువ అంచనాలు పెట్టుకొని ట్రై చేస్తే మంచిది.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులంతా అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ కేబినెట్‌లోని మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నారని అన్నారు. శుక్రవారం ఒక మీడియా సంస్థ ప్రతినిధితో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులంతా అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి తన పదవికి ఎక్కడ ముప్పు వాటిల్లుతుందోనన్న భయం పట్టుకుందని, అందుకే నిత్యం భయపడుతూ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా, బీఆర్ఎస్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే, బీజేపీ నేతలు ఆయనకు మద్దతు పలుకుతున్నారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ జరగలేదని అన్నారు. రుణమాఫీ చేసినట్లు నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మరోసారి సవాల్ విసిరారు. ఢిల్లీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే హడావిడిలో ముఖ్యమంత్రి ఉంటే, మంత్రులు రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలా



అని ఆలోచిస్తున్నారని విమర్శించారు.కొందరు పెద్దల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలి మాటలేనని, వీటిని నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. మోసపు హామీలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజలు ఇప్పుడు వాస్తవాన్ని గ్రహించారని, అందుకే కేసీఆర్ సభల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

## చౌర్య పాఠం రివ్యూ

ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ జంటగా రూపొందిన చిత్రం 'చౌర్య పాఠం'. కార్తీక్ ఘట్టమనేని కథ అందించిన ఈ సినిమా ద్వారా నిఖిల్ గొల్లమారి దర్శకునిగా పరిచయం అయ్యారు. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నకినా ఈ క్రైమ్-కామెడీ డ్రామాతో సినీ నిర్మాణంలోకి ప్రవేశించారు. మరి ఈ సినిమా ఈ రోజు రిలీజ్ అయ్యింది. మరి ఈ సినిమా ఎలా ఉందో సమీక్షలోకి వెళ్లి చూద్దాం. వేదాంత్ రామ్ (ఇంద్ర రామ్) ఒక సినిమా డైరెక్టర్. లైఫ్ లో తను అనుకున్నది సాధించే క్రమంలో అనేక ఇబ్బందులు పడతాడు. ఆ ఇబ్బందుల నుంచి బయట పడటానికి తన ఫ్రెండ్ మరియు కెమెరామెన్ లక్ష్మణ్ తో కలిసి ఓ ప్లాన్ వేస్తాడు. మరో ఇద్దర్ని బబ్లూ, జాక్ లను కూడా తన ప్లాన్ లో పార్ట్ ను చేస్తాడు. ఈ క్రమంలో జరిగిన నాటకీయ పరిణామాల మధ్య బాగా డబ్బు ఉన్న గ్రామంలో దొంగతనం చేయాలని ఫిక్స్ అవుతారు. ఇంతకీ, ఆ గ్రామాన్నే ఎందుకు ఎంపిక చేసుకున్నారు ?, ఆ గ్రామంలోని బ్యాంక్ లో పని చేసే అంజలి (పాయల్ రాధాకృష్ణ)తో వేదాంత్ కి ఎలా ప్రేమ కుదిరింది ?, ఈ ఇద్దరి ప్రేమ కథ ఎలా సాగింది ?, అసలు తాను అనుకున్న ప్లాన్ వర్కౌట్ అయిందా ? లేదా ?, ఈ మధ్యలో ఆ ఊరు సర్పంచ్ వెనుక కథ ఏమిటి ? అనేది మిగిలిన కథ. ఈ సినిమాలో ప్రధాన పాత్ర వేదాంత్ రామ్ పాత్ర.. ఆ పాత్రకు సంబంధించిన దొంగతనం ట్రాక్.. అలాగే మరోవైపు సర్పంచ్ క్రైమ్ ట్రాక్.. ఆ ట్రాక్ తో ముడి పడిన మిగిలిన పాత్రలు.. ఆ పాత్రల తాలూకు పాయింట్ ఆఫ్ వ్యూస్.. ఇలా మొత్తానికి ''చౌర్య పాఠం'' సినిమా కొన్ని చోట్ల పర్వాలేదు. ముఖ్యంగా కామెడీ టోన్ తో సాగే కొన్ని సీన్స్ అండ్ ఇంటర్వల్ సీక్వెన్స్ వంటివి సినిమాకి ప్లస్ అయ్యాయి. ఇక ఈ సినిమాలో హీరోగా నటించిన ఇంద్ర రామ్ తన పాత్రకు తగ్గట్లు చాలా బాగా నటించాడు. అలాగే, హీరోయిన్ పాత్రలో నటించిన పాయల్ రాధాకృష్ణ కూడా చాలా బాగా నటించింది. ఆమె హావ భావాలు కూడా బాగానే అలరించాయి. అలాగే, మిగిలిన కీలక పాత్రల్లో కనిపించిన రాజీవ్ కనకాల, సలీమ్ ఫేకు నటన కూడా ఆకట్టుకుంది. ఇక మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగానే నటించారు. ''చౌర్య పాఠం' సినిమాలో స్టోరీ పాయింట్ అలాగే ట్రీట్మెంట్ బాగున్నా.. పెద్దగా కథ లేకపోవడం, కథనం కూడా రెగ్యులర్ గానే సాగడం ఈ సినిమాకి మైనస్ అయ్యాయి. అదేవిధంగా ప్రధానంగా ఈ చిత్రంలో ప్రస్తావించిన కొన్ని అంశాలు చాలా సినిమాటిక్ గా అనిపిస్తాయి. దీనికితోడు కొన్ని సన్నివేశాలు బాగా స్లోగా సాగడం, అలాగే మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ని క్లారిటీగా ఎలివేట్ చేయకుండా స్క్రీన్ ప్లేని సాగతీయడంతో.. మెయిన్ క్యారెక్టర్స్ సరిగ్గా కనెక్ట్ కాకపోవడం వంటి అంశాలు కనెక్ట్ కావు.

